ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 07 సెప్టెంబరు, 2024 | పేజీలు : 05

## ఎకరానికి 50వేల నష్ట పరిహారం అందించాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ఎకరానికి రూ.50వేల నష్ట పరిహారం అందించాలని బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకట్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలో దెబ్బతిన్న పత్తి,మిరప పంటల పొలాలను ఆయన బిఆర్ఎస్ నాయకులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా రైతులందరికి రైతు రుణ మాఫీ చేయాలని,రైతుభరోసా నిధులను విడుదల చేసి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కందుల రామకోటిరెడ్డి,తోడేటి మహత్యం,షేక్ మైబెల్లి,ఎర్రం శంభిరెడ్డి,పరిమి వెంకటేశ్వర్లు,చింతలచెర్వు వెంకటేశ్వర్లు,ఉప్పలపాటి నరేష్ పాల్గొన్నారు.

# ముచ్చటగా....మూడోసారి



వివరాలు మొయిన్‌లో

## చేనేత మిత్ర (త్రిఫ్ట్)పై స్పష్టమైన ప్రకటన చెయ్యాలి

**ప్రజాపక్షం/మోత్కూర్:** చేనేత మిత్ర, (త్రిఫ్ట్) పథకం ఆగస్టు నెలలో ముగిసినందున, ఈ త్రిఫ్ట్ పథకం అమలు పై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మోత్కూర్‌లో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2021 ఆగస్టులో ప్రారంభమైన త్రిఫ్ట్ పథకం, 2024 ఆగస్టుతో ముగిసినందున, కార్మికుల ఖాతల్లో, ప్రభుత్వం జమ చేయవలసిన డబ్బులు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ పథకం చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. ప్రతి నెల మగ్గం నేసే కార్మికుడు రూ.1200 అనుబంధ కార్మికులు రూ.800 చొప్పున పొదుపు చేసి, ఆర్‌డి (వన్) బ్యాంకు ఖాతలో జమ చేస్తే, ప్రభుత్వం ఆర్‌డి (టూ)లో, రూ.4000 జమ చేసి, మొత్తం డబ్బులు, మూడు సంవత్సరాలకు తీసుకునే విధంగా ఈ పథకాన్ని అమలు చేసిందని తెలిపారు. కాల పరిమితి ముగిసినందున,



ఈ పథకం మళ్ళీ అమలు చేస్తారా, లేదా, అనే అందోళన చేనేత కార్మికుల్లో నెలకొని ఉందని, ఈ నెల 9 వ తేదీన త్రిఫ్ట్ పథకం ముగింపు కార్యక్రమంలో ముఖ్య మంత్రి పాల్గొంటున్న సందర్భంగా, ఈ త్రిఫ్ట్ పథకాన్ని యాదావిదిగా కొనసాగిస్తూ, పునర్ ప్రారంభిస్తామని, చేనేత కార్మికులకు, ముఖ్య మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు వంగరి రాములు, పసునూరి నారాయణ, పసునూరి రమేష్, గారలు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన కలెక్టర్

**ప్రజాపక్షం/మోతె:** మండలంలోని సింగరేణిపల్లి టోల్ ప్లాజ హెలిఫ్యాడ్ వద్ద శుక్రవారం వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా పాలేరులో వరద నష్టంపై రైతులతో సమీక్ష నిర్వహించేందుకు వస్తున్న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్‌లకు అక్కడికి స్వాగతం పలికేందుకు వచ్చారు.



## సాయుధ పోరాట చరిత్రను వక్రీకరణ చేస్తున్న బిజెపి




వివరాలు మొయిన్ లో

## తెలంగణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి



వివరాలు మొయిన్‌లో

## ఆధ్యాత్మిక అంశాలను తెలుసుకోవాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌: విద్యార్థులు చదువుతో పాటు ఆధ్యాత్మిక అంశాలను తెలుసుకోవాలని ప్రిన్సిపల్ వెంకటరమణారావు అన్నారు.శుక్రవారం పట్టణం లోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు మట్టితో తయారు చేసిన గణపతులకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసేందుకు అన్ని పర్వదినాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సంధ్య,నాగకన్య, నాగమల్లేశ్వరి, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



ప్రజాపక్షం/నేరేడుచర్ల: రాష్ట్ర వ్యాప్తంగా 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థుల కొరకు కంటి పరీక్షలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలలో కంటి సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి కళ్ల అద్దాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో హెచ్‌ఎం బట్టు మధు,వైద్యాధికారి జగన్ మోహన్,ఫార్మాసిస్ట్ నాగరాజు,ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి,సైదులు,జానకిరాములు,పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణానికి మేలు



ప్రజాపక్షం/డిండి:మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణానికి ఎంతో మేలని కాలుష్య నివారణకు మట్టి ప్రతిమలను ఉపయోగించాలని తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడివో డానియేల్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరి ఫౌండేషన్ సహకారంతో అమనగంటి అలివేలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరు పాటు పడాలని మట్టి గణపతియే మహా గణపతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాధిక కృష్ణ, బిజెపి దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ఓటర్ సర్వే పరిశీలన



ప్రజాపక్షం/డిండి: త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఇంటింటికి మండలంలో బిఎల్‌వోలు నిర్వహిస్తున్న ఎన్నికల సర్వేను డిండి పట్టణంలోని 140, 142, 143 పోలింగ్ కేంద్రాల సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాఘ్యనాయక్, సీనియర్ అసిస్టెంట్ ముస్తాఫా, ఆర్ఐలు శ్యాం, నర్సింహా, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులనే పూజిద్దాం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలనే పూజిద్దామని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ పిలుపునిచ్చారు శుక్రవారం కళాశాలలో యన్‌యస్‌యస్ యూనిట్స్,ఏకో క్లబ్,బాటనీ మరియు జువాలజీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉపేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా వినాయక చవితి పండుగ ఉత్సవాలు జరుగుతున్న సందర్భంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను తయారు చేసి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా రంగులు పూసిన, విష రసాయనాలతో తయారు చేసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలు నీటిలో త్వరగా కరగవు నీటిని కలుషితం చేస్తాయి దీనితో జల చరాలు మనుగడకు ఇబ్బంది ఎదురౌతున్నది. అందువల్ల వినాయక చవితి ఉత్సవాలలో కాలుష్యానికి కారణమయ్యే ,ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కకు పెట్టి పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దామని పర్యావరణ పరిరక్షణ ను సామాజిక బాధ్యతగా తీసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ, ఏకో క్లబ్ కన్వీనర్ జి.భాగ్య లక్ష్మి జువాలజీ విభాగం అధ్యక్షులు డా. సి జ్యోత్స్న , అధ్యాపకులు మహేశ్వరి,సరిత,కృష్ణ,ప్రోగ్రామ్ ఆఫీసర్స్ యన్ కోటయ్య,యమ్ వెంకటరెడ్డి,కె శివరాణి, ఏ.మల్లేశం, అనిల్ కుమార్,యమ్ సావిత్రి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే ముఖ్యం



ప్రజాపక్షం/హాలియా: పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మట్టితో తయారుచేసిన వినాయకుని విగ్రహాలని ఆమె ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. రసాయనాలు కలిపి తయారుచేసిన విగ్రహాలబదులు మట్టి విగ్రహాలను తయారు చేసుకొని పూజలు చేయాలన్నారు. దీనివలన పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని దాని వలన అందరూ బాగుండాలని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకొని వినాయకుని పూజలు చేపట్టాలని దీనిలో భాగంగానే తమ కార్యాలయం తరఫున ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, చాపల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి...



ప్రజాపక్షం/డిండి: వర్షాల ప్రభావం కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం డిండి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రోగుల వైద్య సేవలకు సంబంధించి, సిబ్బందికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని గ్రామాలలో హెల్త్ క్యాంపు లు నిర్వహించి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉచిత వైద్యాన్ని అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో కేశ రవి, మండల వైద్యాధికారి డా.శైలి, ఆయుష్ డా. దివ్య, సూపర్‌వైజర్, సిబ్బంది, ఎంఐహెచ్‌పి, ఏఎన్‌ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## మీకు ఇష్టమైతే రేపే పెళ్ళి చిత్రం విడుదల

★ చిన్న సినిమాలకు ప్రోత్సాహం కల్పిస్తాం: మంత్రి వెంకట్ రెడ్డి



ప్రజాపక్షం /నార్కట్ పల్లి : చిత్ర పరిశ్రమలో పెద్ద బడ్జెట్ సినిమాలతో పాటు చిన్న సినిమాలను ప్రోత్సహిస్తూ నూతన డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు, నటీనటులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదరిస్తుందని,సినీపరిశ్రమ అభివృద్ధికి తన సహాయసహకారాలు అందిస్తానని తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన రేగట్టే లింగారెడ్డి నిర్మాత గా,దర్శకత్వం వహించి శ్రీరామ లింగేశ్వర ఆర్ట్స్ బ్యానర్పై రూపొందించిన మీకు ఇష్టమైతే రేపే పెళ్ళి చిత్రాన్ని స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంతో కలిసి నార్కట్ పల్లి లో మంత్రి వెంకటరెడ్డి విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మండలానికి చెందిన వారు సినీ పరిశ్రమలో రాణించడం ఎంతో అభినందనీయమని అన్నారు. రాచకొండలో ఫార్మాసిటీతో పాటు నూతన ఫిల్మ్ సిటీని కూడా ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రితో చర్చించినట్లు, త్వరలో దీనిపై వివరణ ఇస్తామని ఆయన తెలిపారు. లక్షల కోట్లు పెట్టి భారీ బడ్జెట్లతోసినిమాలను నిర్మిస్తున్న పోటీ ప్రపంచంలో సామాన్యవక్తిగా తన జీవితాన్ని కొనసాగిస్తూనే ఇంతటి విజయాన్ని సాధించి ఒక చిత్రాన్ని నిర్మాతగా, దర్శకుని గా తన ప్రతిభను చాటుకున్న రేగట్టె లింగారెడ్డిని ప్రత్యేకంగా అభినందించి తనతో పాటు గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,పాశం శ్రీనివాస్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి, రేగట్టె నవీన్ రెడ్డి, నేతగాని కృష్ణ, వారారమేష్, గడుసు శశిధర్ రెడ్డి, కొమ్మనబోయిన మల్లేష్, కల్లూరి శ్రీను, పున్నంరాజు,కొంపెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



ప్రజాపక్షం/చందంపేట: మండలంలో ఏర్పాటు చేస్తున్న గణేష్ మండపాల కు మండల నిర్వాహకులు తప్పని సరిగా పోలీస్ వారి అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ సతీష్ మండపాల నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్ లేదా పోలీస్ స్టేషన్‌కు వచ్చి అనుమతులు తీసుకొని ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు.

## మండల ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు...



ప్రజాపక్షం/డిండి: మండల ప్రజలు ఎల్లప్పుడు వినాయకుని ఆశీర్వాదాలు ఉండి విఘ్నాలు తొలగిపోవాలని కోరుతూ డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలు ప్రజలందరూ సుఖ సంతోషాల నడుమ వినాయకుని నవరాత్రులు జరుపుకోవాలని అన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను కొండమల్లేపల్లి చౌరస్తాలో పట్టుకొని యజమానిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇసుక అక్రమంగా తరలిస్తే ఎంతటివారిపై అయిన కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



ప్రజాపక్షం/మిర్యాలగూడ: పట్టణంలో అద్దంకి నార్కట్‌పల్లి హైవేపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీఎస్పీ రాజశేఖర్‌రాజు ఆదేశించారు. శుక్రవారం మిర్యాలగూడలోని వై జంక్షన్, నందిపాడు, చిల్లాపురం, చింతపల్లి క్రాస్‌రోడ్డును, ఈదులగూడెం జంక్షన్లను ఆయన పరిశీలించారు. ఆ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బారికేడ్లు, సిగ్నల్స్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐ నాగార్జున, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, హైవే అథారిటీ ఇంజనీర్లు, ఎంవిఐ, ఆర్‌అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన



ప్రజాపక్షం/మునుగోడు : గతంలో మునుగోడు గ్రామపంచాయతీలో పని చేసిన కార్యదర్శి పైన మునుగోడు పట్టణానికి చెందిన పలువురు అవినీతికి పాల్పడ్డాడని డీఎల్పీఓ కు ఫిర్యాదు చేయగా శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర మునుగోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.ఆరోపించిన పలువురిని విచారించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని డిపిఓ మురళికి సూచించారు.ఎండిఓ పూజ,మండల పంచాయతీ అధికారి స్వరూపారాణి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆకాశంలో హరివిల్లు



ప్రజాపక్షం/నందికొండ: నందికొండ మునిసిపాలిటీ పరిధిలో శుక్రవారం ఆకాశంలో అద్భుతం దృశ్యం ఆవిష్కృతమైంది. సూర్యాస్తమయ సమయంలో ఇంద్రధనస్సు ఏర్పడింది. శుక్రవారం సాయంత్రం వర్షం కురిసి ఆగిపోయిన తర్వాత ఇంద్రధనుస్సు ఏర్పడింది. అలా కొద్దిసేపటి వరకు ఇంద్రధనుస్సు కనువిందు చేసింది. దీంతో ఆ అందమైన దృశ్యాన్ని చూసేందుకు ఇళ్లలో నుంచి జనాలు బయటకు వచ్చారు. అక్కడే ఉన్న కొందరు యువకులు ఆ దృశ్యాన్ని తమ సెల్ ఫోన్ లలో బంధించి ఆనందించారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ



ప్రజాపక్షం/నేరేడుచర్ల: మండలంలోని కల్లూరు ఆవాస గ్రామమైన లాల్ లక్ష్మీ పురం గ్రామానికి చెందిన గొడ్డేటి యల్లమ్మకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.45వేల విలువగల సిఎం సహాయనిధి చెక్కును శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు పార్థనబోయిన విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అందచేయడం జరిగింది. కార్యక్రమంలో బాల వెంకటేశ్వర్లు, సైదన్న,నందిపాటి హిందూజ, పల్లెపంగ వీరబాబు, బైరెడ్డి బిక్కిరెడ్డి పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి జైలుకు పోతాననే భయం పట్టుకుంది



ప్రజాపక్షం/సూర్యాపేట: మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డికి విద్యుత్ శాఖలో జరిగిన కుంభకోణాలు, అక్రమాల్లో జైలుకు పోతాననే భయం పట్టుకుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ కార్యదర్శి డాక్టర్ వట్టే కృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో జగదీష్ రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలకుల తప్పిదాలతోనే నేడు ఖమ్మంలో వరదలు వచ్చాయని చెప్పారు. వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి తట్టుకోలేకనే బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

## ఆత్మీయ హిందూ సమ్మేళనం



ప్రజాపక్షం/సూర్యాపేట: ఈనెల 10న జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో విశ్వహిందూ పరిషత్ 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు విశ్వ హిందూ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మాళ్ల సత్యంజీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భగవద్గీత మందిరంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మేళనానికి హిందువులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈగ దయాకర్, గజ్జల వెంకట్ రెడ్డి, కృష్ణమూర్తి, పర్వతం శ్రీధరాచారి, నాగవెల్లి దశరథ, చింత వెంకన్న, బైరు విజయ కృష్ణ, దినేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి మున్సిపాలిటీని గ్రామపంచాయతీగా మార్చాలి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: పోచంపల్లి మున్సిపాలిటీని తిరిగి గ్రామపంచాయతీగా మార్చాలని అఖిలపక్ష ముఖ్య నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో అఖిలపక్ష నాయకులు సమావేశమై పోచంపల్లి మున్సిపాలిటీగా మార్పు చెందినప్పటి నుంచి ఏవిధంగా నష్టపోతున్నారో జరిగిన అనర్థాలను వివరిస్తూ ఒక సమగ్ర వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్మన్‌కు సమర్పించారు. మున్సిపాలిటీ ఏర్పాటు వల్ల ఉపాధి హామీ పథకంలో దాదాపు 3,000 మంది ఈజీఎస్లో ఉపాధి కోల్పోయారు. విపరీతంగా ఇంటి టాక్సు పెరిగి ప్రజలు భరించలేని పరిస్థితి. ఇళ్ల నిర్మాణానికి పర్మిషన్లు పేరుతో అధిక టాక్స్ తో పాటు సెట్ బ్యాక్ తీవ్ర సమస్యలుగా మారిపోయి ప్రజలను అనేక ఇబ్బందుల గురి చేస్తున్నా రు. అభివృద్ధి కూడా నానాటికి కుంటుపడుతూ ఎక్కడ వేసిన గొంగడి అన్నట్లుగానే తయారైంది. మున్సిపాలిటీ వల్ల మేలు కన్నా ప్రజలకు నష్టమే జరుగుతుంది. అందువల్ల పరిస్థితి తీవ్రత దృష్ట్యా అఖిలపక్ష నాయకులు పార్టీల ముఖ్య నాయకుల అభిప్రాయం మేరకు మున్సిపాలిటీని తిరిగి గ్రామ పంచాయతీగా మార్చాలని తీర్మానం చేసి సంతకాలు పెట్టి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిట్టిపోలు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నెం శివకుమార్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు భారత లవకుమార్, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు సీత వెంకటేశం, సీటు సత్యనారాయణ, మెరుగు యతినందం, బిజెపి ప్రధాన కార్యదర్శి ఏలే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మండల పిఆర్టియు నూతన కార్యవర్గం



ప్రజాపక్షం/హాలియా:అనుములమండలం పిఆర్టియుటిఎస్ నూతన కార్యవర్గం అధ్యక్షునిగా మంచి కంటి మధు, ప్రధాన కార్యదర్శిగా చెన్నువెంకటరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం హాలియాలో మండల పిఆర్‌టియుటిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2024/26 వరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మంచి కంటి మధు, ప్రధాన కార్యదర్శిగా చెన్ను వెంకటరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేసి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.202426 అసోసియేట్ అధ్యక్షులుగా శివప్రసాద్, రాములు , మండల ఉపాధ్యక్షులుగా కుంచం హరి వర్ధన్, మహిళా ఉపాధ్యక్షులుగా డి సత్యవతి, మండల కార్యదర్శిగా అహ్మద్ , మహిళా కార్యదర్శిగా బి దివ్యలక్ష్మి, భాగ్యశ్రీ లను ఎన్నుకున్నారు.ఈ ఎన్నికకు ఎన్నికల అధికారులుగా దండ వీరారెడ్డి దేవేందర్ , గుర్రం రవి, వ్యవహరించారు.ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కాళం నారాయణరెడ్డి, గౌరవాధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ , అనుముల మండల విద్యాధికారి లావూరి బాలు, మండల నోడల్ అధికారి గుండా కృష్ణమూర్తి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు నెమలి వెంకటరెడ్డి, సైదులు రావుగౌతం , సక్రునాయక్ , చింతల వెంకటేశ్వర్లు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సోమ గాని శ్రీనివాస్, జిల్లా బాధ్యులు పాంపాటి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు చెక్కుల అందచేత



ప్రజాపక్షం/కోదాడ: గత మూడు రోజుల నుండి నియోజకవర్గ వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి కోదాడ అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో కోదాడ పట్టణంతో పాటు వివిధ మండలాలలో వరదతీవ్రతకు అనేక మంది నిరాశ్రయులయ్యారు. నిత్యం వృత్తిలో భాగంగా జర్నలిజం చేస్తున్నటువంటి జర్నలిస్టుల ఇండ్లలోకి నీరు చేరి ఆర్థికంగా నష్టపోయారు.సూర్యాపేట జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్నగౌడ్ ఆదేశాల మేరకు పట్టణానికి చెందిన ఇద్దరు జర్నలిస్టులకు, అనంతగిరి మండలం గోండ్రియాలకు చెందిన జర్నలిస్టుకు రూ.11వేల చొప్పున చెక్కులను పట్టణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ వరదల్లో నష్టపోయిన జర్నలిస్టులకు అండగా ఉంటామన్నారు.కార్యక్రమంలో వెన్నబోయిన పూర్ణచందర్ రావు, మరికంటి లక్ష్మణ్,తోటపల్లి నాగరాజు,నూకపంగు గోపాల్, షేక్ నజీర్,చీమ శేఖర్,కాసర్ల సత్యరాజు,మహమూద్,అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి



ప్రజాపక్షం/సూర్యాపేట: ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలతో భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పట్టణ బిజెపి కార్యాలయంలో సభ్యత్వ నమోదునుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపి సభ్యత్వం కోసం 8800002024కు మిస్ కాల్ ఇచ్చి నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి దేశ వ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశభక్తి, జాతీయవాద భావాజాలంతోభారత్‌ను శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ప్రజాదరణను కోల్పోయాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అబీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కర్నాటి కిషన్, సలిగంటి వీరేంద్ర, చల్లమల్ల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను సన్మానించిన వాసవి క్లబ్



ప్రజాపక్షం/మునగాల: ప్రపంచ జర్నలిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మునగాల మండల జర్నలిస్టులకు సన్మానం చేయడం అభినందనీయమని మునగాల మండల్ ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారుడు గాయం సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వాసవిభవన్‌లో జర్నలిస్టుల సన్మాన సభలో ఆయన మాట్లాడారు. సామాజిక సేవలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వారు ఎప్పుడు ముందుంటారని అన్నారు. వాసవిక్లబ్ మున్ముందు అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వంగవీటి వెంకటగురుమూర్తి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి సమస్యను వెలికితీసి ప్రజల సమస్యలు తీర్చే విధంగా పనిచేయడం జర్నలిస్టుల కృషి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ మండల అధ్యక్షులు కాపర్తి మణికంఠ, వాసా శ్రీనివాసరావు, పివిడిప్రసాద్, కిషోర్‌కుమార్, బాబురావు, ప్రవీణ్‌కుమార్, అఖిల్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు జె.సామ్యూల్, కార్యదర్శి దస్తగిరి, బెజవాడ గోవర్ధన్, నాగబాబు, తుమ్మల వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులతో వాహనదారులకు ఇక్కట్లు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్: మండలంలో శ్రీనివాసపురం గ్రామం నుండి యాతవాకిళ్లకు వెళ్లే రహదారి మధ్యలో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ఆ రహదారి గుండా ప్రయాణించే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.వాహనదారులు వెళ్లడానికి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బురదమయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తిచేసి ఇబ్బందులను తీర్చాలని వాహనదారులు సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని సిఐ చరమంద రాజు అన్నారు.శుక్రవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నందుఓపెన్ ఐస్ సొసైటి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో ఓపెన్‌ఐస్ సొసైటీ సభ్యులు సులువ శ్రీను,చంద్రశేఖర్,శ్రీనివాస్‌రెడ్డి,రామిశెట్టి శ్రీనివాస్, కోడిమెల లక్ష్మణ్,వల్లపుదాసు కృష్ణ,కలాం, సంపత్,పట్టేటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్లబ్ సర్వీసు సెంటర్‌లో పలువురు ఉపాధ్యాయులను మెమోంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తరగతి గదిలోనే సమాజం పట్ల అవగాహన, విషయ పరిజ్ఞానం, సబ్జెక్టులను బోధించేది, వ్యక్తి నిర్మాణం చేసేది ఉపాధ్యాయులేనని చెప్పారు. పాఠశాలలోనే విద్యార్థి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రాజెక్టు అధికారి ఫిరోజ్ కుమార్, మీలా వంశీ, కన్వీనర్ పటేల్ నర్సింహ్మారెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, వెంపటి శభరినాథ్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు...




**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు వినాయకుని ఆశీర్వాదాలు ఉండి విఘ్నాలు తొలగిపోవాలని కోరుతూ దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాల నడుమ వినాయకుని నవరాత్రులు జరుపుకోవాలని అన్నారు.

## ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని 11వ కౌన్సిలర్ కస్తాల శ్రావణ్‌కుమార్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో బయ్యారపు రామారావు ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే సాధ్యమని విద్యను అందించేది గురువులే అన్నారు.కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాతంగి ప్రభాకర్, సునీల్, సైదులు,మీసాల జనార్ధన్,యడవెల్లి వీరబాబు, సీతారాములమ్మ పాల్గొన్నారు.

## వినోదకు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు ను ఏపీ లింగోటం స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పాదూరి వినోద రోడ్డు భవనాల సినిమా ఆటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శాలువతో సన్మానం చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, టీ పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు

**ప్రజాపక్షం /(నల్లగొండ) నకిరేకల్:** నేటి సమాజంలో ఉపాధ్యాయులే రేపటి జాతి నిర్మాతలని మండలంలోని తాటికల్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న అన్నారు. ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు మార్త రాములు అభినందన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి ఉపాధ్యాయుల తల్లిదండ్రుల పాఠశాల గౌరవాన్ని నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, డా. సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి, నూకల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/నిడమనూరు:** బాలింతలు గర్భిణీలు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సైదా బేగం సూచించారు,పోషణ మాసం లో భాగంగా శుక్రవారం నిడమనూరులో పోషణ మహా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా నిడమనూరు మండల కేంద్రంలోని మూడు అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం గురించి గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు వివరించడం జరిగింది. గర్భిణీ, బాలింతలు సంపూర్ణ ఆహారం తీసుకోవాలని వాళ్ళు తీసుకునే ఆహారం బిడ్డ ఎదుగుదలకు ఉపయోగపడుతుందని ఆహారంలో ఇనుము ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలని సూచించారు, అంటువ్యాధులు,సీజనల్ వ్యాధులు విషజ్వరాలు

**మునుగోడు :** పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ నివేష అన్నారు శుక్రవారం మండలంలోని కలకుంట్ల గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు పౌష్టిక ఆహారం తీసుకోవాలని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి,గ్రామ పెద్దలు యాద

**మోటకొండూర్:** పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే పిల్లల తల్లుల ఆరోగ్యం బాగుంటుందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ జ్యోతి తెలిపారు. ఆమే పోషణ మాసం శుక్రవారం సభలో బాగంగా మండలంలోని చాడ అంగన్వాడీ కేంద్రాలలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షా కాలంలో వచ్చే వాతావరణ మార్పులతో ప్రజలు రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు, అంగన్వాడీ కేంద్రంలో అందించే బాలామృతం ,పాలు,గుడ్లు బాలింతలు,గర్భిణీ స్త్రీలు,పిల్లలు

దెంగు ,మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు నీటి తొటలను శుభ్రం చేయాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, సైదా బేగం,అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, పద్మజ, పద్మావతి, వహిద, ఝాన్సీ ఆయా అలివేలు బాలింతలు గర్భిణీలు విద్యార్థు పాల్గొన్నారు.



గిరి రెడ్డి, గర్భిణీ )లు బాలింతలుతదితరులు పాల్గొన్నారు



ఎక్కువ మోతాదులో తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గృహసందర్శన చేసి గర్భిణి స్త్రీలకు,బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శోభ,లలిత ఆశా వర్కర్లు స్కూల్ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యంగా ఎండోమెంట్

★దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించట్లేదు చందంగా దేవస్థానం డిపార్ట్మెంట్.



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** నిరుపేద కుటుంబానికి చెందిన పురోహితునికి ఉపాధి కల్పించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం నుండి జిల్లా ఎండోమెంట్ కార్యాలయానికి సిఫార్సు వచ్చిన ఉపాధి కల్పించడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని నిరుపేద పురోహితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన గిన్నెల శివప్రసాద్ తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడని రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్కు దరఖాస్తు చేసుకోగా నల్లగొండ జిల్లాలో ఉద్యోగం కల్పించాలంటూ తెలంగాణ రాష్ట్ర దేవస్థాన కమిషనర్ కార్యాలయం నుండి సంభంధిత జిల్లా కార్యాలయంకు జూలై 19వ తారీఖున సిఫారస్ లేక పంపగా, నేటికీ రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన ఉత్తర్వుల ప్రకారం తనకు ఉద్యోగం కల్పించక పోగా, నిర్లక్ష్యంగా ఎండోమెంట్ అధికారులు సమాధానం చెబుతున్నారని బాధను వ్యక్తపరిచారు. నిరుపేద కుటుంబానికి చెంది పురోహితుని వృత్తిపై ఆధారపడుతున్నానని, ఎటువంటి ఆధారం లేనందున దయతలిచి నల్లగొండ జిల్లాలో ఎక్కడనైనా పరిచారిక లేక అర్చక పోస్టు ఇప్పించగలరని తెలంగాణ ఉద్యమంలో పాల్గొని,పాటలు పాడానని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఆదుకోవాలని ఆయన వేడుకుంటున్నారు.

## హెచ్ఐవి కేసులను తగ్గించాలి




**ప్రజాపక్షం/నల్లగొండ :** హెచ్ఐవి కేసులను తగ్గించేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ప్రత్యేకించి కేసులు ఎక్కువగా వచ్చేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించాలని తెలిపారు.గురువారం అయన జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన ,చికిత్స కోసం ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన సంచార సమీకృత హెచ్ఐవి పరీక్ష వాహనాన్ని జండా ఊపి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు, వాహన సౌకర్యం లేని ప్రాంతాలలో హెచ్ఐవి కేసుల గుర్తింపు, బాధితులకు చికిత్స అందించేందుకు ఈ వాహనం బాగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రజలు హెచ్ఐవి బారిన పడకుండా కౌన్సిలింగ్ చేయడం, అవగాహన తీసుకు వచ్చేందుకు గ్రామీణ ప్రాంతాలకు ఒక మంచి అవకాశమని , ఈ వాహనం ద్వారా ఎయిడ్స్ పై అవగాహనతో పాటు, చికిత్స, అలాగే కౌన్సిలింగ్, రక్త పరీక్షలు వంటివి నిర్వహించడం జరుగుతుందని, ఎక్కడైనా పాజిటివ్ కేసులు వస్తే చికిత్స అందించడానికి అవకాశం ఉందని, ముఖ్యంగా మహిళలు లకు ఎయిడ్స్ పాజిటివ్ సోకినట్లయితే ముందే గుర్తించి చికిత్స అందిస్తే బిడ్డకు నెగటివ్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కాగా ఈ సంచార సమీకృత హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్ష వాహనాన్ని రాష్ట్రంలోని 10 జిల్లాలకు కేటాయించగా, అందులో నల్లగొండ జిల్లా ఒకటిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ అరుంధతి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జిల్లా ఎయిడ్స్ ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్, సూపర్వైజర్ సంపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 9న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగే సమాచార హక్కు చట్టం సదస్సు పోస్టర్‌ను శుక్రవారం పట్టణంలో సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ సమాచార హక్కు వికాస సమితి కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ పౌర సేవలు అందించడంలో తనవంతుగా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు, పౌర సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సతీష్‌కుమార్, ఎండి.కలీం, సల్మాన్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి వ్యాధిపై అవగాహన



**ప్రజాపక్షం/రామన్నపేట:** మండలంలోని తుమ్మలగూడెం గ్రాంలో వైఆర్‌జి కేర్ లింక్ వర్కర్స్ స్కీం సంస్థ వారు ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో హెచ్‌ఐవీ రక్త పరీక్షల మీద అవగాహ కల్పించారు. ప్రతి ఒక్కరు నెలకొకసారి తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. హైచ్‌ఐవీ అసురక్షిత లైంగిక సంబంధాల వల్ల వస్తుందని, రక్త మార్పిడి, కలుషిత సిరంజీల ద్వారా వస్తుందని, హెచ్‌ఐవీ సోకిన గర్భవతి అయిన తల్లి నుంచి బిడ్డకు వ్యాపించే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా టీబీ, ఎస్‌టీఐ పరీక్షలు కూడా చేయించుకోవాలన్నారు. హెచ్‌ఐవీ అంటు వ్యాది కాదని అంటించుకునే వ్యాది అన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు అరుందతి, సునీత, పంచాయతీ సెక్రటరీ రసూల్, మాజీ ఎంపీపీ పూస బాలమణి , సంస్థ డీఆర్‌సీ, భిక్షమయ్య, లింకు వర్కర్లు బాలజ్యోతి, భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

## ఓటు సవరణ జాబితాను సిద్ధం చేయాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ఇంటింటికి తిరిగి పకడ్బందీగా ప్రత్యేక ఓటు సవరణ జాబితాను సిద్ధం చేయాలని సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తుంగపాడు గ్రామ పంచాయతీ బీఎల్‌వోలు నిర్వహిస్తున్న సవరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి జనవరి 1, 2025 నాటికి 18 ఏంపడ్ల నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఫారం 6,8 అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఓటు మార్పులు, చేర్పులు పారదర్శకంగా చేపట్టాలన్నారు.

## పోచంపల్లి చేనేత పరిశ్రమ విద్యార్థులకు ఒక అధ్యయన కేంద్రం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి చేనేత పరిశ్రమ ఒక అధ్యయన కేంద్రంగా విద్యార్థులకు ఉపయోగపడుతుందని హైదరాబాద్ సెయింట్ ఫ్రాన్స్ కళాశాల విద్యార్థి ఉపాధ్యాయ బృందం కొనియాడింది. ఓ ప్రముఖ సంస్థ ఆధ్వర్యంలో 80 మంది విద్యార్థులతో కూడిన బృందం క్షేత్రస్థాయి అధ్యయనం పరిశీలన సంఘర్షణ కోసం వచ్చినట్లు తెలిపారు. చేనేత పరిశ్రమ కార్మికుల జీవన ప్రమాణాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు కష్టాల మార్కెటింగ్ డిమాండ్ ప్రభుత్వ ప్రోత్సాహకాలు టై అండ్ డై విధానం చీరల తయారీ చిటికీ వేసే విధానం వంటి పద్ధతులను తెలుసుకునేందుకు వచ్చినట్లు బృందం తెలి పారు. క్లాస్ రూమ్ బయట ప్రాక్టికల్ గా మంచి విద్యను అందించేవిధంగా తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని టై అండ్ డై అసోసియేషన్, టూరిజం కేంద్రాన్ని, ప్రైవేట్ వ్యాపార సముదాయాలను సందర్శించారు. చేనేత వస్త్రల కలను చూసి అబ్బురపడ్డారు.ఫ్యాకల్టీ శిరీష, జీతం విద్యార్థులు ఈ సందర్శనలో ఉన్నారు.